# ఉపాధ్యాయుల నియామకం - 2023 కొరకు నోటిఫికేషన్

## (నోటిఫికేషన్ నెం. 20/RC-1/DSC/TRT/2023, Dt. 06-09-2023)

1. G.O.Ms. No.96, ఫైనాన్స్ (HRM-VII) డిపార్ట్‌మెంట్, తేది: 25.08.2023, G.O.Ms. No.25, స్కూల్ ఎడ్యుకేషన్ (SER-III) డిపార్ట్‌మెంట్, తేది: 05.09.2023 లోని ప్రభుత్వ ఉత్తర్వుల ననుసరించి డిస్ట్రిక్ట్ సెలక్షన్ కమిటి ద్వారా రాష్ట్రంలోని ప్రభుత్వ మరియు స్థానిక సంస్థల పాఠశాలల్లో స్కూల్ అసిస్టెంట్లు, సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులు, భాషా పండితులు, వ్యాయామ ఉపాధ్యాయుల ఉద్యోగాలలో నియామకం కొరకు వెబ్‌సైట్ **(https://schooledu.telangana.gov.in)** నందు **20.09.2023 నుండి 21.10.2023 వరకు** లభ్యమయ్యే నిర్దిష్ట దరఖాస్తు ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తులు కోరబడుచున్నవి.
2. జిల్లాలవారీగా నియామకం కొరకు గల ఉద్యోగాల వివరాలు అనుబంధంలో ఇవ్వబడినవి.
3. ఫీజును చెల్లించి, తమ దరఖాస్తును దాఖలుచేసే ముందు, వెబ్‌సైట్ **(https://schooledu.telangana.gov.in)** నందు **20.09.2023** నుండి లభ్యమయ్యే మరియు ఉచితంగా డౌన్‌లోడ్ చేసుకోగలిగే సమాచార బులెటిన్‌ను దరఖాస్తుదారులు పూర్తిగా చదివి, ఈ నియామకం కొరకు అవసరమైన అర్హతల గురించి తెలుసుకోవలెను.
4. **(A) ఫీజు –** ఒక్కొక్క ఉద్యోగానికి దరఖాస్తు ప్రాసెసింగ్ మరియు వ్రాత పరీక్ష కొరకు చెల్లించాల్సిన ఫీజు రూ.1000/- ఒకటికంటే ఎక్కువ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోదల్చిన అభ్యర్థులు ప్రతి ఉద్యోగం కొరకు వేర్వేరుగా రూ.1000/-లను చెల్లించి, దరఖాస్తు చేసుకుంటున్న ప్రతి ఉద్యోగం కొరకు వేర్వేరు దరఖాస్తును దాఖలు చేయవలెను.
   **(B) ఫీజు చెల్లింపు విధానం –** వెబ్‌సైట్ **https://schooledu.telangana.gov.in** నందు **20.09.2023 నుండి 20.10.2023 వరకు** లభించే పేమెంట్ గేట్‌వే లింక్ ద్వారా క్రెడిట్ కార్డు, డెబిట్ కార్డు/నెట్-బ్యాంకింగ్ సర్వీస్ ద్వారా ఆన్‌లైన్‌లో చెల్లించి, దరఖాస్తులను 20.09.2023 నుండి 21.10.2023 వరకు దాఖలు చేయవచ్చును.
5. దరఖాస్తును ఆన్‌లైన్‌లో దాఖలుచేసే దశలవారీ ప్రక్రియ, వెబ్‌సైట్ **https://schooledu.telangana.gov.in** లోని **యూజర్ గైడ్** నందు **15.09.2023** నుండి అందుబాటులో ఉంటుంది. ప్రతి జిల్లాలో ఉన్న ఉద్యోగం, కమ్యూనిటీ మరియు మాధ్యం వారీ ఖాళీలు వెబ్‌సైట్ **https://schooledu.telangana.gov.in** నందు **15.09.2023** నుండి లభిస్తాయి.
6. **వయస్సు:** i) అభ్యర్థులు కనీసం 18 సంవత్సరాలు మరియు గరిష్ఠంగా 44 సంవత్సరాల వయస్సు గలవారై వుండవలెను. వయస్సు 01.07.2023 నాటికి పరిగణించబడును (స్టేట్ అండ్ సబార్డినేట్ సర్వీస్ రూల్స్ యొక్క రూల్-12(1) (a) (v)).
   ii) వయస్సు సడలింపు: పైన పేర్కొన్న గరిష్ఠ వయో పరిమితి దిగువ సందర్భాలలో సడలింపు చేయబడును:

| క్ర.సం | అభ్యర్థుల కేటగిరి | అనుమతించబడే వయో సడలింపు |
|---|---|---|
| 1 | తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు | రెగ్యులర్ సర్వీస్ కాలం ఆధారంగా 5 సంవత్సరాల వరకు |
| 2 | ఎక్స్-సర్వీస్ మెన్ | 3 సంవత్సరాలు మరియు సాయుధ దళాల్లో సేవలందించిన కాలం |
| 3 | SC/ ST/ BCs & EWS | 5 సంవత్సరాలు |
| 4 | దివ్యాంగులు | 10 సంవత్సరాలు |

7. **అర్హతలు:** సమాచార బులెటిన్‌లో ఉద్యోగ వారీగా అర్హతలు ఇవ్వబడినవి.
8. a) వ్రాత పరీక్ష కంప్యూటర్ బేస్డ్ రిక్రూట్‌మెంట్ టెస్ట్ (CBRT) **ఆన్‌లైన్‌లో** దిగువ సెంటర్ల వద్ద నిర్వహించబడును:
   1. మహబూబ్‌నగర్, 2. రంగారెడ్డి, 3. హైదరాబాద్, 4. మెదక్, 5. నిజామాబాద్, 6. ఆదిలాబాద్, 7. కరీంనగర్, 8. వరంగల్, 9. ఖమ్మం, 10. నల్గొండ మరియు 11. సంగారెడ్డి.
   b) అభ్యర్థులు వారి దరఖాస్తులో పరీక్ష కేంద్రాల ప్రాధాన్యత క్రమాన్ని దాఖలు చేయవచ్చును. అయితే సదరు తేదీన కేంద్రాల సామర్థ్యం మరియు లభ్యత ఆధారంగా అభ్యర్థులకు కేంద్రాలను కేటాయించడం జరుగుతుంది.
9. వ్రాత పరీక్ష షెడ్యూల్ - **ఆన్‌లైన్** విధానంలో కంప్యూటర్ బేస్డ్ రిక్రూట్‌మెంట్ టెస్ట్ **(CBRT)** 20.11.2023 నుండి 30.11.2023 మధ్య నిర్వహించబడును.
10. ఉద్యోగం యొక్క ప్రతీ కేటగిరి కొరకు అర్హతా ప్రమాణాలు, రిజర్వేషన్ నిబంధన, స్ట్రక్చర్ మరియు సిలబస్ వివరాలు మొదలగునవి **"సమాచార బులెటిన్"లో** ఇవ్వబడినవి.